గుడ్ టచ్, బాడ్ టచ్‌పై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

గుడ్ టచ్, బాట్ టచ్‌పై అవాహన పోస్టర్లను కలెక్టర్ కృతికా శుక్లా సోమవారం ఆవిష్కరించారు. స్త్రీ శిశు అభివద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ పోస్టర్లను జిల్లాలోని అన్ని స్కూల్స్, అంగన్వాడీ స్కూల్స్, సచివాలయాల్లో అందరికీ కనపడేవిధంగా అంటించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా బాల బాలలికలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేక తాకరాని ప్రదేశాలలో తాకినా వెంటనే వారి తల్లిదండ్రులకు, టీచర్స్‌కు, లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు కాల్ చేసి చెప్పాలని సూచించారు. వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ప్రతి స్కూల్లో విస్తతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

విద్యుత్ ఉద్యమ అమరులకు ఘన నివాళి

విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు సిద్ధమవ్వాలని పలువురు వామపక్షాల నాయకులు పిలుపు ఇచ్చారు. సోమవారం అమర వీరులకు ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ సుందరయ్య భవన్‌లో విద్యుత్ అమర వీరులు సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలాస్వామి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సిపిఎం సీనియర్ నాయకులు దువ్వా శేషబాబ్జి, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జి.ఆదినారాయణ, ఆర్‌పిఐ రాష్ట్ర నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడారు. 2000లో దేశ చరిత్రలో నిలిచిపోయిన విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రజా పోరాటం సాగిందని తెలిపారు. ఆగస్టు 28న బషీరాబాగ్ ప్రజా మహా ప్రదర్శనలో చంద్రబాబు ప్రభుత్వం సాగించిన దమనకాండలో ముగ్గురు అమరులయ్యారని చెప్పారు. నాటి ఉద్యమ ఫలితంగా పాలకులు అనేక సంవత్సరాలు పాటు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహసం చేయలేదన్నారు. ఆ మేరకు ప్రజలకి న్యాయం జరిగిందని, విద్యుత్ ప్రయివేటీకరణ దూకుడు తగ్గిందని గుర్తు చేశారు. ఇప్పుడు మరలా జగన్ ప్రభుత్వం గత పాఠాలు మరిచిపోయి విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రయివేటీకరణ వేగం పెంచిందన్నారు. జగన్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలు చేపడతామని ప్రతినబూనారు. ప్రజలపై భారాలు వేసి పాలన సాగిస్తామంటే ఎర్ర జెండా పార్టీలు ఊరుకోవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ప్రసన్న, సిపిఎం నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిహెచ్.రమణి, సిహెచ్.అజయ్ కుమార్, కె.వీరబాబు, కె.సింహాచలం, పి.వీరబాబు, పి.రామకష్ణ, సిహెచ్.విజయ్‌కుమార్, టి.రాజా, ఎం.వి.రమణ, మలకా రమణ, ఎం.సూరిబాబు, కృష్ణాజీ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** పట్టణంలోని నండూరి ప్రసాదరావు భవనంలో సిపిఎం నాయకులు విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ప్రాణ త్యాగాలతో ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే భయపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో రాబోయే రోజుల్లో రైతులకు ప్రజలకు చాలా తీవ్రమైన అన్యాయం చేసే విధంగా నిర్ణయాలు నిర్ణయాలు చేస్తోందన్నారు. నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 30వ తేదీ నుంచి సెప్టెంబర్ నాలుగోవ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.చిన్న, కోనేటి రాజు, విశ్వనాథం, నాగేశ్వరరావు, మణి, వీరబాబు, భాస్కర్, ఎస్.శ్రీను, ఎస్.రాజేష్, సూర్యనారాయణ, పి.చిరంజీవి, నందీశ్వరుడు, ఎ.రాజు పాల్గొన్నారు. **పెద్దాపురం** విద్యుత్ పోరాట యోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఉద్యమాల బాటలో ముందుకు సాగాలని సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అన్నారు. స్థానిక నువ్వుల గుంట వీధిలోని భగత్ సింగ్ సెంటర్లో విద్యుత్ అమరవీరుల సంతాప సభలో ఆయన ప్రసంగించారు. తొలుత అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం నాయకులు గడిగట్ల సత్తిబాబు, నెక్కల నరసింహామూర్తి, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు చింతల సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తైనాల శ్రీను, నీలం శ్రీను, గడపా వీరబాబు, కేదారి నాగు, పాపేశ్వరావు, క్రాంతి కుమార్, రొంగల సుబ్బలక్ష్మి, దారపు రెడ్డి సత్యవతి ప్రసంగించారు. ఈ సభలో ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, మహాపాతిన రాంబాబు ఆధ్వర్యంలో ఉద్యమ గీతాలను ఆలపించారు.

కాకినాడలో..

పిఠాపురంలో..

పెద్దాపురంలో..

జగనన్న విద్యా దీవెనతో రూ.27.43 కోట్ల లబ్ధి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో 2023, ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా మొత్తం 40,397 మంది విద్యార్థులకు రూ.27.43 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. 2023, ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా నగరిలో సోమవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జగనన్న విద్యా దీవెన జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కృతికా శుక్లా కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డి.వి.రమణమూర్తి తదితరులతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు మొత్తాన్ని జమచేసిన అనంతరం కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి అధికారులతో కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం మెగా చెక్‌ను విద్యార్థులకు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డీవీ రమణమూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయశాంతి పాల్గొన్నారు.

మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

నూతన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పిఠాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కమిటీని రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా పి.వరహాలు, జిల్లా కార్యదర్శిగా ఎం.గంగాసూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షునిగా జి.శ్రీకాంత్, కృప, సహాయ కార్యదర్శులుగా వాసు, మణికంఠ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు రాము, మణికంఠ, లోవరాజు, సిద్ధు, వెంకటేష్, చిన్ని, శివ, గోపాల్, అరుణ్, మణికంఠ, సంజయ్, సాహిత్, సైలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం, అందరికీ విద్యా- ఉపాధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా, వ్యతిరేక విధానాలపై నూతన జిల్లా కమిటీ పోరాడాలని సూచించారు. ఈ ప్లీనరీ సమావేశంలో విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, డిగ్రీలో హానర్స్ డిగ్రీ విధానాన్ని విరమించుకోవాలని, జూనియర్, కళాశాలకు నూతన భవనాలు నిర్మించి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థినులపై దాడులు అరికట్టాని, మహిళలకు రక్షణ కల్పించాలని తీర్మానాలు చేశారు.

తిరుమాలి విద్యార్థినికి కలెక్టర్ ప్రశంస

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని తిరుమాలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మాగాపు నవ్యశ్రీ ఇండిపెండెన్స్ డే స్పీచ్ కాంటెస్టులో జిల్లా మొదటి స్థాయిలో నిలిచింది. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్లో నవ్యశ్రీకి కలెక్టర్ కృతికా శుక్లా మెడల్, సర్టిఫికెట్, రూ.వెయ్యి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి జి.నాగమణి, రైజ్ కోఆర్డినేటర్ జీవి ప్రసాద్, పాప గైడ్ అండ్ ట్రైనింగ్ టీచర్ తూము రౌతు శ్రీనివాసరావు ఉన్నారు. ఈ సందర్భంగా నవ్యశ్రీని, గైడ్ శ్రీనివాసరావును తిరుమాలి గ్రామ సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్, ఎంఇఒ బి.అబ్బాయి, పాఠశాల హెచ్ఎం బాబూరావు అభినందించారు.

సమిష్టి కృషి వల్లే దేశంలోనే 2వ స్థానం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషి వల్లే ఇండియన్ స్మార్ట్‌సిటీ అవార్డ్స్-2022లో కాకినాడ దేశంలోనే రెండో స్థానంలో నిలవగలిగిందని కాకినాడ స్మార్ట్‌సిటీ ఎండీ, సిఇఒ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు పేర్కొన్నారు. కాకినాడ స్మార్ట్‌సిటీ పారిశుధ్య విభాగంలో దేశంలో రెండవ స్థానంలో నిలవడంపై సంతోషం వ్యక్తం చేస్తూ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం కేక్‌కట్ చేసి అధికారులు, ఉద్యోగులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా నాగనరసింహారావు మాట్లాడుతూ కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి వంటి ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం, స్మార్ట్‌సిటీ యంత్రాంగం, ప్రత్యేకాధికారులు, సూపర్‌వైజరీ అధికారులు ఎంతో సమన్వయంతో చేసిన కృషి వల్ల కాకినాడకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. గతంలోనూ అత్యంత నివాసయోగ్య నగరాల్లో దేశంలోనే కాకినాడయ నాలుగో స్థానంలో నిలిచిందని, ఇప్పుడు పారిశుధ్య విభాగంలో ద్వితీయస్థానాన్ని దక్కించుకోవడం మరింత సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఈ స్థానాన్ని పదిలం చేసుకోవడంతోపాటు ప్రథమస్థానంలో నిలిచేలా మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ పి.సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిసి కోన శ్రీనివాస్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, డిసిపి హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఒ మానే కృష్ణమోహన్, ఎఇ సిరీష్, ఆర్ఒ చక్కా రమణ, డిఇలు వెంకట్రావు, మాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న ఎఎస్‌పి కాజల్

పోలీస్ కార్యాలయంలో స్పందన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ ఆదేశాలపై ఎఎస్‌పి (సెబ్) డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎఎస్‌పి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను విని, సమస్యలను సత్వరం పరిష్కరించా ల్సిందిగా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందనకు వచ్చిన అర్జీదారులకు రామారావుపేటకు చెందిన సిఎ స్వామి భోజన సదుపాయం కల్పించారు.

ఈశ్వరరావుకు చిక్కాల పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాజీ జెడ్‌పిటిసి పెసింగి ఈశ్వరరావు తనయుడు పెసింగి సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఈశ్వరరావును మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా గాడిమొగ పంచాయతీ చినవలసల గ్రామంలో ఈశ్వరరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వుంగరాల వెంకటేశ్వరరావు, లంకే రాముడు, లంకే నూకరాజు, కామాడి సూర్యనారాయణ, పులపకూర అప్పారావు, సోమరాజు, ధర్మారావు, చంద్రాల బుజ్జి, పితాని బుజ్జి ఉన్నారు.

ఆదిత్యలో 'స్కెచప్'పై వర్క్ షాప్

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 'స్కెచ్అప్'పై నిర్వహించిన వర్క్ షాప్‌లో వాల్యూ యాడెడ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శ్రేష్ట ఇంజనీర్స్ ఇంటీరియర్ డిజైనర్, కె.ప్రశాంత్ స్కెచ్అప్ ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా నిర్వహించిన ఈ వర్క్ షాప్‌లో సివిల్ విభాగాధిపతి డాక్టర్ బి.రామ్మోహన్ రెడ్డి, ఎ.దేవేందర్ రెడ్డి, లక్ష్మి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎన్.అనూష పాల్గొన్నారు.

విద్యార్థినులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -కరప

నక్కా సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పూర్వ విద్యార్థులు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఇన్‌ఛార్జి హెచ్ఎం స్వర్ణ రాణి తెలిపారు. సోమవారం 1987-1938 సంవత్సరానికి చెందిన పూర్వపు విద్యార్థులకు చెందిన నక్కా రంగారావు రూ.35,000 విలువైన పాఠ్యపుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు అందించారు. పుర్వ విద్యార్థులు మల్లిపూడి బాబులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నక్కా బుజ్జి, సాఫ్ సెక్రెటరీ ఎం.రమేష్ పాల్గొన్నారు.

మాతృభాషపై అవగాహనతోనే జ్ఞానం

ప్రజాశక్తి-కాకినాడ, పెద్దాపురం

మాతృభాషను అధ్యయనం చేయకుండా ఇతర భాషలు అర్థం చేసుకోలేరని రిటైర్డ్ తెలుగు పండితులు కాకరపర్తి దుర్గాప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో తెలుగు పండితులు పిఎస్.ఫణిబాబు అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు 160 జయంతి సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాష ఉద్యమానికి ఎంతో కృషి చేశారని, భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరుపురానివన్నారు. వ్యవహారిక భాషను అమల్లోకి తీసుకురావడంలో ఆయన అనేక ఒత్తిళ్లు, నిర్బంధాలను ఎదుర్కొన్నారన్నారు. ఈ సభలో తెలుగు భాష ఉపాధ్యాయులు డాక్టర్ కెఎస్.ప్రకాశరావు, వెంకటస్వామి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడారు. అనంతరం నగరంలోని పలు పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ప్రసాదరావు, దక్ష స్కూల్ కరస్పాండెంట్ పి.యోగేశ్వర్, యుఎస్ఎన్.రెడ్డి, మలక వెంకటరమణ, ఎం.వెంకట రమణ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ పాఠశాల నుంచి 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాష పరిరక్షణ, వికాసం విద్యార్థుల చేతుల్లోనే ఉందని ప్రముఖ సాహితీవేత్త, కవి, గజల్ రచయిత డాక్టర్ రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు. పెద్దాపురంలోని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్లో సోమవారం జరిగిన వ్యవహారిక భాషా ఉద్యమ నేత గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఇంత ఘనంగా జరగటం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన ప్రక్రియలు ఆకట్టుకున్నాయన్నారు. తెలుగు భాష కేవలం సాహిత్య భాషగానే ప్రాచుర్యంపొందుతుందని, జ్ఞాన భాషగా కూడా తెలుగు భాష అభివృద్ధి చెందాలన్నారు. శ్రీప్రకాష్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు తెలుగు భాషపై పట్టు సాధించాలన్నారు. వార్తాపత్రికలను చదవటం ద్వారా అర్థవంతమైన, ఆమోదయోగ్యమైన భాష అలవడుతుందన్నారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఈ సభలో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎంవివి.మూర్తి, పాఠశాల అకడమిక్ అండ్ కల్చరల్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కాకినాడలో విజేతలైన విద్యార్థులు..

ఎంఎల్‌ఎ పొన్నాడకు పదవిపై హర్షం

ప్రజాశక్తి- తాళ్లరేవు

ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌ను టిటిడి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యునిగా నియమించడంపై ముమ్మిడివరం ఎఎంసి. చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివన్నారాయణ స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంలో దేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని శివన్నారాయణ అన్నారు. బిసిలను రాజ్యసభ స్థాయికి పంపించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఒక శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన తనకు ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వడంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. ఎఎంసి. చైర్మన్ పదవి నేపథ్యంలో ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ తన వద్ద నుంచి ఏమీ ఆశించకుండా తన పేరును ముఖ్యమంత్రికి సూచించారన్నారు. అనంతరం ఎంఎల్‌ఎ సతీష్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఆయన వెంట పి.మల్లవరం ఉప సర్పంచ్ పంపన రామకష్ణ, గంజా కాశి తదితరులు ఉన్నారు.


ఎంఎల్‌ఎ సతీష్ కుమార్‌ను సత్కరిస్తున్న శివన్నారాయణ

కార్టూ'నిజం'

కలెక్టర్‌కు శ్రీనగర్ పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రుల వినతి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ శ్రీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి విద్యార్థుల సమస్యలు వివరించారు. పాఠశాల తెరిచి 4 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పాఠాలు పూర్తి చేయలేదన్నారు. టీచర్స్ నియామకంపై అనేకసార్లు విన్నవించుకున్న పాఠశాల హెచ్ఎం ఇప్పటివరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపించారు. కాకినాడ శ్రీనగర్ పాఠశాలలో ఉన్న టీచర్లను బదిలీపై పంపించిన తర్వాత మళ్లీ యథావిధిగా అదే స్థానానికి పంపించాలని ఉత్తర్వులు ఇచ్చారన్నారు. టీచర్లు ఇంకా రాకపోవడం వల్ల పాఠాలు సరిగ్గా జరగడం లేదని తల్లిదండ్రులు చెప్పారు. గత నెలలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించాలని చెప్పినా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరేతిన్నట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలను కూడా విద్యాశాఖ అధికారులు బేఖాతర్ చేస్తున్నారన్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌జెడి నాగమణికి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

సామర్లకోటలో గృహ నిర్మాణ పనుల పరిశీలన

సామర్లకోట రూరల్ : గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో పలు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటిసి లేఔట్‌లో నిర్మాణాల పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజల సౌలభ్యం కోసం డయల్ కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వృద్ధులు, మహిళలు, వికలాంగులు వంటి వారి సౌలభ్యం కోసమే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్‌యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 13 మంది వివిధ సమస్యలపై ఫోన్ ద్వారా కమిషనర్‌కు సమస్యలు విన్నవించారు. మంచినీరు, పారిశుధ్యం, డెబ్రిస్ తొలగింపు, వీధి దీపాల నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. న్యాయపరమైన వివాదాలు, ఆర్థిక పరమైన అంశాలు మినహా ఇతర సమస్యలు అన్నింటిని ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించిన తరువాత వాటి వివరాలను సంబంధిత ఫిర్యాదుదారునికి ఫోన్ ద్వారా తెలియజేస్తున్నామని, వారి స్పందనను కూడా తెలుసుకుంటున్నామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ప్రక్రియను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఇ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, డిసిపి హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

స్పందనలో పాల్గొన్న కమిషనర్

ప్రచారం చేస్తున్న సుంకర పావని

36వ డివిజన్‌లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ 36వ డివిజన్‌లో టిడిపి నాయకులు పార్టీ మేనిఫెస్టోపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సిలిండర్ల నమూనాలు ప్రదర్శించారు. భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలను మాజీ మేయర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సభ్యులు చల్లా పార్వతి, సాన లక్ష్మి, రిక్క అమ్మజి, సీరం కనకం, బొడ్డు రాజ్యం, తోట సతీష్, యాళ్ల రాజు, మహిళలు పాల్గొన్నారు.

రామారావు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు రామారావు మాతృమూర్తి మరణించడంతో ఆ కుటుంబాన్ని సోమవారం పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పరామర్శించారు. రామారావు తల్లి బొడ్డు సూర్యుడు (77) ఇటీవల మరణించారు. ఈ సందర్భముగా సోమవారం ఉదయం ఎంఎల్‌ఎ చినరాజప్ప స్థానిక బ్రౌన్ పేటలోనిరామారావు ఇంటికి చేరుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, రాష్ట్ర రైతు సంఘం నాయకుడుకంటే జగదీశ్ మోహన్ బాబు, తాతపూడి అరుణ వంశీ, సైపుల్లా పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-తాళ్లపూడి

సారాను విక్రయించేందుకు ప్యాకింగ్ చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తాళ్లపూడి ఎస్ఐ కెవి రమణ సోమవారం వెల్లడించారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో మండలంలోని రాగోలపల్లిలో నాటుసారాను విక్రయించేందుకు ప్యాకెట్లు చేస్తున్న పొనుకుమాటి రామారావును అరెస్టు చేసి, ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటు సారాను తయారు చేసేందుకు వినియోగించే 120 కేజీల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితునికోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం కామనగరువు పంచాయతీ 4వ వార్డు కు చెందిన ఎమ్మెస్ఎన్ కాలనీలో రూ.10 లక్షలు పంచాయతీ నిధుల నుంచి సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్, సర్పంచుల సమైక్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజలపూడి భాస్కరరావు, ఎంపిటిసి సభ్యుడు మెండు గంగా భవానీ, కార్యదర్శి రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, సంసాన బాబీ, సంసాని అబ్బు, పమ్మి తాతాజీ, అయ్యప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేసి 25 వారాలు పూర్తి

ప్రజాశక్తి-అమలాపురం

చిందాడగరువు ఎంపిటిసి సభ్యులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేసి 25 వారాలు పూర్తయింది. స్పందనకు వచ్చే వారికి మజ్జిగ అందజేసి ఆయన వారి దాహాన్ని తీరుస్తున్నారు. కలెక్టరేట్లో చలివేంద్రం ఏర్పాటు చేసి 25 వారాలు పూర్తయిన సందర్భంగా ఎంపిటిసి సభ్యులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు సహాయ సహకారాలు అందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెసి ఎస్ నుపూర్ అజయ్, డిఆర్ఒ సిహెచ్.సత్తి బాబులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వేశ్వరరావు , కలెక్టరేట్ సిబ్బందికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

మహాసభ విజయవంతానికి ఎంఆర్పిఎస్ పిలుపు

ప్రజాశక్తి -ఐ.పోలవరం

ఎస్సి వర్గీకరణ కోసం త్వరలో హాలో మాదిక చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయటానికి సోమవారం మురమళ్ళ గ్రామంలో ఎంఆర్పిఎస్ సమావేశం నిర్వహించారు. యు.విజయ కిషోర్ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ వల్లూరి సత్తిబాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మాదిగ పల్లి నుంచి ఇంటి కొకరు చొప్పున తరలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాదిగ జిల్లా ఎంఇఎఫ్ అధ్యక్షులు యు.వెంకట్రావు, ఎంఎస్పి అధ్యక్షులు యార్లగడ్డ సత్తిబాబు, సవరపు బైరవమూర్తి, పలివెల నాగేంద్ర, ఆకుమర్తి మోహన్, వీధి నాగభూషణం, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

దాడులపై న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఇటీవల విజయవాడలో న్యాయవాది ఆవుల ప్రవీణ్కుమార్పై దాడి, వీరవల్లి పోలీస్ స్టేషన్లో తగరం కిరణ్బాబు పై అక్రమ కేసులను నిరసిస్తూ న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యదర్శి బొంగులూరి మధుబాబు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడికి పాల్పడ్డవారిని వెంటనే అరెస్ట్ చేయాలని, పెట్టిన అక్రమ కేసులు తొలగించాలన్నారు. ప్రభుత్వాలు న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య, మళ్ల గంగాధర్, స్పోర్ట్స్ కార్యదర్శి లింగంపల్లి శివకుమార్, న్యాయవాదులు కొల్లా వీర్రాజు, కిలపర్తి శ్రీనివాస్, రాజాల చిట్టిబాబు, పలివేల నాగేంద్ర, రమణం వెంకట్రావు, పిల్లి బలరాముడు, మాదాల మంజూష ఉన్నారు.

నెహ్రూకు టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను సోమవారం మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్వీఎస్ఎన్ వర్మ, తుని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యనమల కృష్ణుడు పరామర్శించారు. నెహ్రూ సోదరి నాగలక్ష్మి ఇటీవల మరణించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి పైలా సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, వాసిరెడ్డి ఏసుదాస్, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు రాజు, కొత్త కొండబాబు, తదితరులు ఉన్నారు.

స్పందనకు 14 అర్జీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్డిఒ కార్యాలయంలో ఆర్డిఒ జె.సీతారామారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారం కోరుతూ 14 అర్జీలు అందాయి. ఈ అర్జీలు సంబంధిత శాఖల అధికారులకు పంపించి వెంటనే పరిష్కరించి అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించామని ఆర్డిఒ సీతారామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఒ బాలామణి, మున్సిపల్ మేనేజర్ జ్యోతి రాణి, ఎడిఎ దైవ కుమార్, సిడిపిఒ ఉష, డిప్యూటీ తాసిల్దార్ భాను కుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి కూలర్ అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

దాతలు రాకేష్, పూజిత దంపతులు వారి కుమారుడు దక్ష పేరుతో రూ.10 వేల విలువైన వాటర్ కూలర్ను సోమవారం కొత్తూరు అంగన్వాడీ కేంద్రానికి బహూకరించారు. వాటర్ కూలర్ను మున్సిపల్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా బీబీ, టీచర్ బివిఎన్.రత్న కుమారి, ఆయా సత్యవతి పాల్గొన్నారు.

సెప్టెంబర్లో టిడ్కో ఇళ్ల అప్పగింతకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

టిడ్కో గృహాలను సందర్శిస్తున్న ఎంఎల్ఎ ద్వారంపూడి

సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. సోమవారం ఆయన స్థానిక పర్లోపేటలోని టిడ్కో గృహాలను సందర్శించారు. గృహనిర్మాణ ప్రగతిని, అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. తెలుగుదేశం పాలనలో టిడ్కో ఇళ్లను ప్రతిపాదించినప్పటికీ పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించలేక పోయారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సొంతింటికల నెరవేర్చే క్రమంలో టిడ్కో, జగనన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణాలను వేగవంతం చేశారన్నారు. కాకినాడలో తొలివిడత సుమారు 1410 ఇళ్ళను లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా టిడ్కో ఇళ్ళను సెప్టెంబర్ మొదటి, లేదా రెండవ వారంలో లబ్ధిదారులకు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలా అరకొర వసతులు, అసంపూర్తి పనులతో లబ్ధిదారులకు ఇళ్ళను అప్పగించేందుకు తాము వ్యతిరేకమని, సకల సదుపాయాలు, సౌకర్యాలతో లబ్ధిదారులకు ఇవ్వాలన్నదే సిఎం ప్రధాన ఆకాంక్ష అని అన్నారు. ఆయన వెంట ఎంఎల్సి కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైసిపి నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసి ఛైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే మహిళాభ్యున్నతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వైసిపి పాలనలో మహిళలపై దాడులు పెరిగిపయాయని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 13వ డివిజన్ల ఆయన పర్యటించారు. టిడిపి మేనిఫెస్టోపై మహిళలకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి తెలుగుదేశం ప్రభుత్వానికే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఒమ్మి బాలాజీ, చిక్కాల సత్యవతి, గాది శివరామకృష్ణ, తుమ్మల సునీత, ఎలిపే శ్రీనివాస్, బాసి రమణారెడ్డి, రేసు అన్నవరం, యాదవ శ్రీను, జారుల్లా ఖాన్, సయ్యపురెడ్డి రమణ, షేక్ బాషా, ఎస్.కే జిలాని, భద్రరావు, కలగా సువర్ణ, పలివెల బాబ్జీ, నిద్రబింగి సత్తిబాబు, మురళీకృష్ణ, బేతా అప్పలరాజు, జొన్న లోవరాజు, జొన్న వెంకన్న, రామకృష్ణ, కొండపు మంగ, పద్మ, మూగు చిన్ని, ఎల్లయమ్మ, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్


ఆర్థిక సహాయం అందిస్తున్న దొరబాబు

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వెనక ముప్పిడి జ్యోతి, సూర్య ప్రసాద్ ఇల్లు సోమవారం తెల్లవారు జామున దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో కుటుంబానికి చెందిన సామాగ్రి, దుస్తులు మొత్తం కాలిపోగా కుటుంబం నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పరామర్శించారు. హౌసింగ్ చైర్మన్ దొరబాబు బాధిత కుటుంబానికి రూ.10 వేల నగదు, బియ్యం, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జె.రామారావు, తహసీల్దార్ ఎస్ఎల్ఎన్.కుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, రెడ్డి లోవకుమారి, పితాని కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, రెడ్డి శ్రీనివాస్, లక్ష్మీ సత్యనారాయణ, పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఒకే సంస్థకు ఇసుక ధారాదత్తం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పేద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఇసుక రాష్ట్రవ్యాప్తంగా ఒకే సంస్థకు ధారా దత్తం చేసి సామాన్యులకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు అన్నారు. తాళ్లరేవులో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో చిక్కాల రామచంద్రరావు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సామాన్యులకు ఇసుక దొరకని పరిస్థితుల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజంగా దొరికే ఇసుక ర్యాంపులు అన్నీ జెపి సంస్థకు దారాదత్తం చేసేసారని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక సుమారు రూ.వెయ్యికి ఇవ్వగా ప్రస్తుతం రూ.4 నుంచి రూ.5 వేలకు అమ్ముతున్నట్టు చెప్పారు. వ్యవసాయానికి సైతం వైసిపి ప్రభుత్వం సాగునీరు సక్రమంగా అందించలేకపోతోందన్నారు. ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే మళ్లీ గాడిలో పెట్టగలరని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వుంగరాల వెంకటేశ్వరరావు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దొరబాబు

సిఎం జగన్ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వచ్చే నెలలో సామర్లకోట సిబిఎం కళాశాల మైదానంలో జరిగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు కోరారు. గుడివాడ, సిరివాడ, కాండ్రకోట గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 12 లేదా 15న ముఖ్యమంత్రి సామర్లకోట వస్తారన్నారు. ఈ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయన్నారు. ఇటిసి లే అవుట్లో నిర్మించిన జగనన్న కాలనీని ఆయన ప్రారంభిస్తారన్నారు. 36 అడుగుల వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ఎంపిడిఒ బత్తిన అశోక్ కుమార్, జోకా నానాజీ, పల్ల గంగారావు, కామన రామకృష్ణ, మద్దూరి వెంకటేశ్వరరావు, మాకిరెడ్డి శ్రీనివాస్, గవరసాన రామస్వామి, చవ్వాకుల కృష్ణ, కనపర్తి బాబి, శ్రీను, గోపి, పంచాయతీల కార్యదర్శులు భారతి, బషీర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా సావరం పుంతరోడ్డు

మండపేట మండలంలోని ఏడిద గ్రామ శివారుసావరం నుంచి మండపేట పట్టణానికి చేరుకునేందుకు ఎంతో సౌకర్యవంతంగా ఉండే సావరం పుంత రోడ్డు గత కొంతకాలంగా అధ్వాన్నస్థితికి చేరుకోవడంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సావరం ప్రజలు మండపేటకు ఏడిద గ్రామం మీదుగా వెలుతున్నారు. అయితే ఈ పుంత రోడ్డు నేరుగా మండపేట బైపాస్ రోడ్డు మీదుగా సత్యశ్రీ రోడ్డుకు కలుస్తుంది. అక్కడి నుంచి రాజారత్న, కలువపువ్వు సెంటర్, తదితర ప్రాంతాలకు వెళ్ళవచ్చు. సుమారు నాలుగు కిలోమీటర్ల ఉన్న ఈ రోడ్డంతా గోతుల మయంగా మారడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ రోడ్డు అభివృద్ధి చేయడంలో భాగంగా రోడ్డును కొంతమేర తవ్వేశారు. అయితే ఎన్నికల అనంతరం తిరిగి పనులు ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డు అభివఅద్ధికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గోతులమయంగా ఉన్న రహదారి

కార్యవర్గ సభ్యులతో వూటుకూరి

వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వూటుకూరి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బండారులంక గామానికి చెందిన వైసిపి నాయకులు, కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపిపి వూటుకూరి సుబ్రహ్మణ్య స్వామిని జాతీయ చేనేత ఫెడరేషన్ పెద్దలు ఎంపిక చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం గాజువాకలోని టిఎస్ఆర్ కల్యాణ మండపంలో జరిగిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ చేనేత ఆత్మీయ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నియామకపత్రాన్ని అందించి వూటుకూరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బండారు ఆనంద ప్రసాద్, నక్కిన చిన వెంకట్రాయుడు, గంజి చిరంజీవి, నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు.


నిలదీస్తున్న కౌన్సిలర్లు

సమస్యలపై మున్సిపల్ కౌన్సిలర్ల ధ్వజం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మున్సిపాలిటీలో తమ వార్డు సమస్యల విషయంలో అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు కౌన్సిలర్లు సోమవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్లో ధ్వజమెత్తారు. ఈ విషయమై త్వరలో సామర్లకోటకు రానున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాను ఫిర్యాదు చేయనున్నట్టు సీనియర్ కౌన్సిలర్ పితాని కృష్ణ స్పష్టం చేశారు. తమ వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగని కారణంగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయకుంటే తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని నాలుగో వార్డ్ కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ అధికారులను హెచ్చరించారు. ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, పిట్టా సత్యనారాయణ, సేపీని సురేష్, కరణం రాజకుమార్, వీరభద్రరావు, కాళ్ల శ్యామల, పిల్లాడి సత్యవతి, నమ్మి సూర్య దుర్గ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉబా జాన్ మోజెస్, అధికారులు పాల్గొన్నారు.

జగన్కు పరిపాలన చేత కాదు

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా జగన్ నెరవేర్చక పోగా పరిపాలన చేయడం తనకు చేతకాదని నిరూపించుకున్నారని టిడిపి మహాశక్తి మహిళా కమిటీ చైర్మన్ ఎస్వీఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం అన్నారు. సోమవారం మండలంలోని వెంగాయమ్మపురంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య, కొత్త కొండబాబు, గునిపే భరత్, రేఖ బుల్లి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సుంకవిల్లి రాజు, బద్ది సురేష్, కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ప్రతినిధులు

చంద్రయాన్ సక్సెస్ మరపురాని ఘట్టం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

చంద్రయాన్-3 విజయవంతం చరిత్రలో మరపురాని ఘట్టమని ఇస్రో శాస్త్రవేత్త పాలాని సోమరాజు అన్నారు. ఏలేశ్వరంలో సోమవారం నిర్వహించిన చంద్రయాన్ విజయోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయ వంతంతో భారత్ ప్రపంచ దేశాలకే తలమానికంగా మారిందన్నారు. ఎంఎల్ఎ పర్వత ప్రసాద్ మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతం యావత్ భారతజాతికి గర్వకారణమని కొనియాడారు. అనంతరం బాలాజీ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి జ్యోతుల నాగసత్య శ్రీనివాస్, ఏలేశ్వరం యూనిట్ అధ్యక్షుడు అనసూరి నాగేశ్వరరావు, కర్రి అప్పారావు, గొళ్ళ నాగేశ్వరరావు, పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S.No.788/2022
Between:
Nichenakolla Rajeswari ...Plaintiff
And
Kanikella Venkayamma, W/o.Bullayya, Hindu, Aged about 45 Yrs, R/o.D.No.12-41, SC Peta, Kadiyam (V) & (M), East Godavari District, JCJ Rajamahendravaram. ...Defendant
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.**31-8-2023** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **డోకల శ్రీనివాసరావు**
తేది. 10.8.2023 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S.No.303/2018
Between:
Athili Surya Kumar ...Plaintiff
And
Kesana Sita Rama Prasad, S/o.Gopala Kishna, Hindu, Aged Years, Employee, O/o. Deputy Director, Public Relation Officer, INRP Department, Anamkalakendram, Rajamahendravaram, East Godavari District. ...Defendant
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.**30-8-2023** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **డోకల శ్రీనివాసరావు**
తేది. 10.8.2023 అడ్వకేట్, రాజమండ్రి.

యానాం వార్తలు

మల్లాడి తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-యానాం

యానాంలో నిర్వహిస్తున్న పేకాట క్లబ్ స్థానిక ప్రజా ప్రతినిధి సహకారంతో జరుగుతోందని పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆరోపించడాన్ని సామాజిక కార్యకర్తలు పెసల వెంకటేష్, హరిప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు మల్లాడి మానుకోవాలన్నారు. మల్లాడి సొంత తమ్ముడైన మల్లాడి సత్తిబాబు, ఆయన ముఖ్య అనుచరులు క్లబ్లు పెట్టినప్పుడు మల్లాడి ఎక్కడున్నారని వారు ప్రశ్నించారు. ఎంఎల్ఎ గొల్లపల్లి గత నవంబర్లో పుదుచ్చేరి అసంబ్లీ ముందు నిరాహారదీక్ష చేసి యానాంలో ఉన్న క్లబ్బుల్ని మూయించారని గుర్తు చేశారు. రాయల్ రిక్రియేషన్ క్లబ్బు నిర్వాపకులు కోర్టును ఆశ్రయించి క్లబ్బుకు కావాల్సిన అన్ని అనుమతులూ తెచ్చుకుని నడుపుతున్నారని తెలిపారు. నిర్వాహకులు మల్లాడికి కమీషన్ ఇవ్వడం ఆపేసి ఉండి ఉంటారని, అందుకే క్లబ్ మూసేయాలని మల్లాడి అంటున్నారని ఆరోపించారు. ఎంఎల్ఎపై బురద జల్లాలని ప్రయత్నించడం తగదన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ, తదితరులు

జగనన్న కాలనీలో పనులన పరిశీలన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లులో భాగంగా సామర్లకోట జగనన్న లేఔట్ లో సామూహిక గృహప్రవేశాల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొననుండగా అభివృద్ధి పనులను మౌలిక వసతి పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎల్సి కర్రి పద్మశ్రీ సోమవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జి దవులూరి దొరబాబుతో కలిసి పనులను పరిశీలించారు. కాలనీలో మౌలిక వసతుల పనులను, ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజేస్, వైసిపి కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు

ఇళ్ల స్థలాల జాబితాపై విచారణ ప్రారంభం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

పట్టాలిచ్చి మూడేళ్లయిన తర్వాత ఇళ్ల స్థలాల లబ్ధిదారుల జాబితాపై నాగులపల్లిలో విచారణ ప్రారంభించారు. దీనిపై సోమవారం విచారణకు వచ్చిన 11 మంది రెవెన్యూ శాఖ అధికారుల వద్ద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు నేరెళ్ల రెడ్డి, సుబ్బిరెడ్డి తదితరులు అధికారులతో మాట్లాడుతూ పట్టాలిచ్చే ముందు సుమారు ఆరుసార్లు విచారణ చేసి అర్హులను ఎంపిక చేశారన్నారు. చుట్టూ ఉన్న గ్రామాలలో పేదలు ఇల్లు నిర్మించుకుంటే తమ గ్రామంలో మాత్రం ఇళ్లను నిర్మించనివ్వకుండా కక్ష కట్టి ఆపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అర్హులే ఉన్నట్టు ఒక్క నాగులపల్లి గ్రామంలోనే అనర్హులు ఉన్నట్టు విచారణ చేయడం ప్రజలను అవమానించినట్టేనన్నారు. అర్హుల జాబితాను కుదించేందుకే పట్టాలిచ్చిన మూడేళ్ల తర్వాత ఈ ఎంక్వయిరీ పెట్టారన్నారు.

మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 150/2022
బిట్వీన్:
శ్రీమతి పెనుమాల లక్ష్మి నరసు and another ...వాదులు
అండ్
పెనుమాల నరసింహారావు అండ్ others ...ప్రతివాదులు
టు: పెనుమాల నరసింహారావు, తండ్రి: లక్ష్మణస్వామి, H.No. 302, ఇంద్ర ప్రస్త అపార్ట్మెంట్స్, వాకలపూడి, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం.
ఈ పై నెంబరు దావాను వాది మీపై దావా "A" షెడ్యూలు దాఖలా ఆస్తులకు Injunction ఉత్తర్వులు, "B" షెడ్యూలు దాఖలా ఆస్తులకు వాటా మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **ది.22-9-2023వ తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.** అట్లు కాని ఎడల మీ పరోక్షమందున తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
అమలాపురం, అడ్వకేట్స్, ముమ్మిడివరం.
25-8-23. సెల్: 94400 41751

మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 288/2019 and I.A.No. 33/2019 in O.S.No. 12/2019
బిట్వీన్:
గాదిరాజు సత్యనారాయణ రాజు ...వాది
అండ్
1) మట్ట రాజు
2) తోట రాము ...ప్రతివాదులు
టు: ఆర్-1 /డి-1:
మట్ట రాజు, తండ్రి: ఇస్సాకు, ప్లాట్ నెం.134, వెంకటాద్రి టౌన్షిప్, పేజి-3, గట్కసరి మండలం, నారపల్లి పోస్టు రంగారెడ్డి జిల్లా, Native of కేశనకుర్రు గ్రామం, ఐ.పోలవరం మండలం.
ఈ పై నెంబరు దావాను వాది మీపై దావా ఆస్తికి హక్కుదారుడుగా నిర్ణయించి భూమిని మనం చేయమని మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు పెండింగులో ఉండగా వాది చనిపోయినారు. వాది గారి వారసులుగా గాదిరాజు వసుదేవవర్మ వగైరాలు ఐ.ఎ.నెం. 288/2019 పిటీషను దాఖలు చేసి వార్ని దావాలో వారి తరుపున అతని వారసులుగా జాయిన్ చేయమని కోరుచూ దాఖలు చేసియున్నారు. అలాగే దావాతో పాటుగా ఐ.ఎ.నెం. 83/2019 అను పిటీషనును దావా తేలేవరకూ దావా "ఆస్తిని ఎవ్వరికీ ట్రాన్స్ఫర్ చేయకుండాను, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇప్పించమని కోరుచూ దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు ఐ.ఎ.నెం. 288/2019, ఐ.ఎ.నెం. 33/2019లలో మీకు నోటీసులు అమలు నిమిత్తం మీ హాజరు నిమిత్తం వాయిదా **ది.04-09-2023వ తేదీ అయి ఉన్నది. వాయిదా రోజు మీరు ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెనన్ని అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.**
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
అమలాపురం, అడ్వకేట్స్, ముమ్మిడివరం.
25-8-23. సెల్: 94400 41751